

శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్ : గర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.
గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 06
సంచిక : 08

**నేపథ్యం:**
**తల్లి-తండ్రి-గురువు-దైవం**

మాఘ పౌర్ణమి
February 5, 2023

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | http://www.saimastersevatrust.org/Speeches/SHRADDHA.mp3<br>ఎంతటి శ్రద్ధ, జాగ్రత్తలతో శ్రీ స్వామివారి వంటి మహాత్ముల సన్నిధిని సద్వినియోగం చేసుకునటలో ఎరుక వహించాలో హెచ్చరిస్తూ "Laser బ్లేడ్ తో కోసినట్లు ఉంటాయి మహాత్ముల వాక్యాలు " అన్న శ్రీ మాస్టారు మాటకు వివరణగా శ్రీ సార్ విశ్లేషణ సాగుతుంది. "ఒంటి దూలపు ఇల్లు వేసుకొని ఉండమన్న" శ్రీ స్వామి సూక్తి కి వివరణగా స్వామి వారే ఏకైక ఆధారంగా |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

[redacted]

లేకపోవడం ఎలా ఉంటుందో తెలుపుతున్నారు.

సార్ ప్రవచనాన్ని pdf బుక్ రూపంలో చదువుకోవటానికి ఈ క్రింది లింక్ ఉపయోగించండి
http://www.saimastersevatrust.org/PagesForUser/SMSTe_Magazines/Shraddha.pdf

నీవే తల్లివి తండ్రివి

నీవే నా తోడు నీడ నీవే సఖుడా |

నీవే గురుడవు దైవము

నీవే నా పతియు గతియు నిజముగ కృష్ణా ||


# విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 9 |
| 3 | సార్ సత్సంగం ( డైరి విషయాలు) | 16 |
| 4 | సార్ లెటర్లు | 19 |


[redacted]

[redacted]


| | | |
|---|---|---|
| 5 | సార్ సత్సంగం | 28 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 33 |


సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

[redacted]

**"త్వమేవ మాతాచ పితా త్వమేవ, త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ,**
**త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ, త్వమేవ సర్వం మమదేవ దేవ"**

అని మనం ఎన్నిమార్లు పూజ చేస్తే అన్నిమార్లు చెపుతాము. కానీ శ్లోకం అర్ధం ఆచరించము – ఆ శ్లోకం ఏమి చెబుతుంది? **మన భార్యా బిడ్డలు, బంధు మిత్రులు, మాతా పితరుల రూపాలలో ఆయన మన ఎదురుగా ఉంటే వాళ్ళంతా ఆ పరమాత్మయేనని గుర్తించి శ్రద్ధా భక్తులతో సేవించమని గదా! మరి మనకు వారి కృప ఎలా కలుగుతుంది అని చెప్పేవారు**.

- సార్ లెటర్స్ నుండి





శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

ఓం శ్రీ సాయిరాం

“సద్గురువు అనగానే మనకు సాయియే స్ఫురణకు వస్తారు. మన ముందు నుల్చొని చిరునవ్వుతో పలకరిస్తారు” అని శ్రీ మాస్టారు ఒక సందర్భంలో ప్రస్తుతిస్తారు.

శ్రీ మాస్టారు, శ్రీ సార్ల తో పరిచయమన్న వారందరికీ కూడా సద్గురువు అనగానే శ్రీ మాస్టారు, శ్రీ సార్ లు గుర్తుకు వచ్చి మనను చిద్విలాసంతో పరిశీలిస్తూ కళ్ళకు కట్టినట్లు కనపడతారు. మనను ఆనంద సాగరంలో ముంచుతారు. మనపై అంతటి ప్రభావం కలుగుటకు వారు ఇచ్చిన అనుభవం ఏమిటి ? అంటే “త్వమేవ మాతాచ పితాత్వమేవ --- సర్వం మమ దేవదేవా!” అన్న రీతి వారు మన పట్ల ప్రవర్తించడం, ఎట్టి స్వలాభ అపేక్ష లేక మనకు దత్తం కావడం అనిపిస్తుంది. తల్లి, తండ్రి, గురువు, దైవం మొదలగు అందరూ దగ్గర అనుభూతిని, వారు చేసే మేలును మనము పొందగలగటం. అలా చేయగలగడం ఒక్క సద్గురువు దగ్గర మాత్రమే సాధ్యము. అందుకే పూర్ణ సద్గురువులు అందరూ తనను

[redacted]

చెబుతారు.

తల్లి ఆలన - పాలన చూడడం, తండ్రి పోషణ-పాలన, గురువు చదువు-వివేకము నేర్పడం, దైవం మనను సన్మార్గవర్తనులుగా చేసే కర్మఫల ప్రదాతగా నడపడం చేస్తే సద్గురువు ఇవన్నీ ప్రసాదించడమే కాక మన అజ్ఞానాన్ని, దైన్యాన్ని మన్నిస్తూ అలుపు సొలుపే లేక వారి అద్భుత సన్నిధి, సహాయం మనకు అందిస్తూ మన మానసిక పరివర్తన వచ్చేవరకు, తృప్తి-శాంతులు పొందే వరకు మనకు వారి చేయూతను ఇస్తారు.

సద్గురువు ఎట్టి గుర్తింపును ఎప్పుడూ కోరుకున్నను మన శ్రేయస్సును కోరి ఈ విషయాన్ని గుర్తింపచేసేది కూడా సద్గురువే! ఇట్టి అనుభవాలు మరలా మరలా నెమరవేసుకుంటూ నిత్యం స్మరించుకుంటుంటే వారిపై తల్లి, తండ్రి, గురువు, దైవం, సర్వులపై ఉండే ప్రేమ, గౌరవం, భక్తి సద్గురువుపై ఎందుకు కలగవు ? అని అడుగుతారు శ్రీ సార్. ఆ భావాన్ని “గురుభావం” అని అది కలిగినప్పుడు “గురువు పై ప్రతి చిన్న విషయానికి ఆధారపడు అదే అసలైన సాధన” అన్నది



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

[redacted]

“నిత్యం సద్గురువు ప్రసాదించిన అనుభవాలను స్మరించి పులకించే పూజ పూజ” అని, అలా చేస్తుంటే “ఎందుకు చాపల్యాల నుండి దూరంగా ఉండాలో తెలుస్తుంది. వ్యామోహాలు, చాపల్యాలు అన్నీ పోతాయి” అని శ్రీ సార్ చెప్పడంలో మనమనుసరించవలసిన మార్గం విశదమవుతుంది.

సహజంగా వేరువేరు విషయాలకు, సమస్యలకు, వేరువేరు మనుషులు, వస్తువులు కారణమ అనుకుంటూ, ఆధారపడే మనకు ఇట్టి సద్గురువు (తత్వం) పరిచయమయ్యాక సద్గురు సర్వసమర్థత్వం, సర్వవ్యాపకత్వం, సర్వజ్ఞత్వం వారి కృప వల్ల అనుభవం అయ్యాక, అనుక్షణం ఎక్కడైనా ఏ పరిస్థితుల్లోనైనా వారి సాంగత్యం తప్ప మరేది మనకు సమాధానంగా తోచదు. అన్ని ప్రశ్నలకు, సమస్యలకు, సమాధానంగా నిలచి మనం సద్గురుని “త్వమేవ మాతాచ పితా త్వమేవ... సర్వం మమ దేవదేవ”గా గుర్తించి, స్వీకరించి, ఆచరించుటకు స్ఫూర్తినిస్తుంది.

అయితే “మన నిత్యజీవితంలో శాంతి, ఆనందం, సద్గురు సాంగత్యం తప్ప ఏమీ లేవా? ఉండవా?” అంటే ఆ ఎరుక నిలుపుకోవడానికి

[redacted]
ఇష్టాలు వారధిగా నిలుస్తాయి అని మన నిత్యజీవితానుభవాలు, శ్రీ మాస్టారు, శ్రీ సార్ లేఖలు తెలుపుతాయి.


మరలా మరల "సర్వం మమదేవ దేవా.." అన్న గుర్తు విశ్వరూపుడైన సద్గురువు పై నిలుపుకోవడానికి, నిత్యజీవితంలో మనం వ్యవహరించే తల్లి, తండ్రి, స్నేహితులు, పిల్లలు వ్యక్తులు ఇలా అందరి రూపాలలో సద్గురువే, భగవంతుడే మన ఋణానుబంధాలను తీరుస్తూ మనను సంస్కరించుటకు ఆయా పరిస్థితులను కల్పించి మనను అనుగ్రహిస్తున్నారని గుర్తించమంటారు. ఈ అభ్యాసం తగినంతగా చేస్తూ, మరలా మరల ఆ గుర్తుని నిలుపుకొనుటకు సత్సంగం, సద్గ్రంథ పఠనం, సద్గురు-మహాత్ముల సాంగత్యం మొ|| ప్రత్యేక ప్రయత్నం చేసుకుంటుంటే, దత్తుడైన సద్గురు సాన్నిధ్యం, రక్షణ గుర్తించి మనం సద్గురునికే "దత్తం" కాగలుగుతాము.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

శ్రీ సుబ్బరామయ్య సార్ తో పరిచయము గల ఎందరికో శ్రీ సార్ తల్లి, తండ్రి, గురువు, దైవం గా నడిపించిన ఎన్నో అనుభవాలు ప్రసాదించారు.

సాయి తనకు గల కొన్ని అనుభవాలను ఇచ్చట పంచుకుంటున్నాడు:

**శ్రీ సార్ తల్లిగా అనుగ్రహించిన అనుభవాలు:**

1. G. E లో జాబ్ చేస్తూ గొలగమూడి దర్శించే రోజుల్లో నా ఆరోగ్యం విషయం నేను చెప్పకనే శ్రీ సార్ అడిగి, టైం టు టైం మార్పును గుర్తిస్తూ, నేను తగ్గిపోయానని, తగ్గిపోతున్నానని కొన్ని రోజులు అమ్మ వస్తే బెంగళూరులో ఉండి వండి పెడితే సాయికి మంచిదని, బాగుంటుందని నాన్న గారికి లెటర్ రాసి వచ్చేటట్లు చేయడం.


2. జాబ్ నుండి రిజైన్ చేసి పీహెచ్డీ చేయమని చీటీ వచ్చి అప్లై చేసిన తర్వాత, ఇంటర్వ్యూలు అటెండ్ అయ్యి వచ్చాక సార్ నాకు సీటు వచ్చిందా ? అని STD బూత్ కు సైతం వెళ్లి కాల్ చేసి తల్లిలా ఆత్రుత పడడం, తండ్రిలా అన్ని ఇంటర్వ్యూలకు అటెండ్ చేయించడం.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

[redacted]


3. PhD జాయిన్ కావడానికి వెళ్ళినప్పుడు తల్లితండ్రుల లాగా బస్సు వద్దకు వచ్చి చేయి ఊపుతూ, ఆశ్సిసులు ఇస్తూ మరీ సాగనంపడం.
4. ప్రతిసారి గొలగమూడి నుండి బయలుదేరేటప్పుడు సార్ ఇంటి బయటకు వచ్చి ఆశీర్వదిస్తూ సాగనంపడం.
5. గొలగమూడి లో నివాసం ఉన్న రోజూ ఎంతో ఆకుకూర శ్రీ సార్ తనకు కోసుకున్నట్లు, ప్రతి ఆకు ఎంతో ఓపికతో కోసి కిటికీ గుండా నా రూమ్ లో వేసేవారు. రోజూ కూరకు ఆ ఆకు ఒక్కటే సరిపోయేది! ఇంతటి మాతృ హృదయం అడగకనే లభింప చేసిన దైవానికి శతకోటి వందనాలు.
6. వీకెండ్ లో అందరినీ సాగనంపిన తర్వాత చివరిగా శ్రీ సార్ నన్ను ప్రేమగా తల్లి -దండ్రులను మరిపించే లా పలకరించి ఇంట్లోకి వెళ్లేవారు.
7. శ్రీ సార్ ప్రక్క గదిలో లేక కొన్ని రోజులు ప్రక్కనే నిద్రిస్తూ ఉండగా, నిరంతరం వారి సన్నిధిలో ఉన్నట్లు ఉండేది. ఆ రోజుల్లో అట్టి దివ్య సన్నిధి ప్రసాదించిన శ్రీ సార్ కు కృతజ్ఞతాభివందనాలు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

1. PhD లో చేరిన తర్వాత కూడా ఆరోగ్యం సరిగా లేక గొలగమూడి లో శ్రీ సార్ వద్దకు వెళ్లాలి, ఉండాలి అనే కోరిక తీవ్రంగా ఉండడంతో వారం - వారం గోలగమూడి వస్తుంటే తండ్రిలా అడుగకనే మందు ఇప్పించేవారు, ఆహార నియమం సరిచేసి, వారి సంగత్యం తో పోషణ ఇచ్చి పంపించే వారు.
2. ఏది తింటే, ఎలా తింటే పడుతుందో ఎక్స్పరిమెంట్ చేయించి, ఆరోగ్యం పెంపొందించేందుకు తపనపడేవారు. తింటే అరగడం లేదు అంటే జ్యూస్ చేసుకునేందుకు మిక్సీ సార్ ఇంట్లోది ఇచ్చి అందులో జ్యూస్ తీసుకొని, కూర కూడా డైరెక్ట్ గా అరగనప్పుప్పుడు మిక్సీ వేసి జ్యూస్ చేసి తినమని చెప్పి, తన కుమారుని ఏ రీతి ఆరోగ్యం పెంపొందించే తపనతో ఉంటారో ఆ రకంగా చేశారు. అంతకంటే ప్రయత్నం చేసేవారు, చేయించేవారు. శ్రీ సార్ ఆరోగ్యానికి-ఆహారానికి సంబంధించిన పుస్తకాలను సైతం చదివి ఏది తినాలో చెప్పేవారు.
3. PhD లో నెలకొకసారి మాత్రమే గొలగమూడికి రావాలని తర్వాత కండిషన్ రాగా, వారం వారం సార్ కు ఫోన్ చేస్తే శనివారం



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

[redacted]

ఉదయం-సాయంత్రం, మరల ఆదివారం ఉదయం- మరలా ఆదివారం సాయంత్రం ఇంచుమించు గంట దాకా కూడా మాట్లాడేవారు, ప్రసాద్ ఫోన్ లో! చివరలో ప్రసాద్ ను పంమిమ్మేయాలి ఇంక అని పెట్టేసేవారు అప్పుడప్పుడు. ఎంతో వివరంగా నా గోడు విని, ఆప్యాయంగా నచ్చజెప్పి, చురకలు అప్పుడప్పుడు వేస్తూ వారి సంభాషణ భాగ్యం ప్రసాదించేవారు, నాకు, మా అమ్మగారికి. సత్సంగ విషయాల నుండి జనరల్ విషయాల వరకు మాట్లాడుతూ అప్పుడప్పుడు వారి సర్వవ్యాపకత, సర్వజ్ఞత్వం, సర్వ సమర్ధత్వం వెల్లడి చేస్తూ అంత సమయం వెచ్చించడం తల్లి-తండ్రి అయిన సద్గురువుకు కాక మరి ఎవరికి సాధ్యం?

## శ్రీ సార్ గురువుగా

1. “మనం ఇన్స్పెక్టర్ జాబ్లో ఉండి పరిస్థితిలు మనకనుకూలంగా మలచుకోవడం ఏమిటి ? మన సంస్కారానికి తగ్గ జాబ్ ఎంచుకోవాలి” అని చెప్పి Academic జాబ్ వైపు మరలేటట్లు చేయడం. అలా అని మనం own డెసిషన్ తీసుకోకుండా

[redacted] సమర్ధత్వాన్ని గుర్తించేలా చేయడం. గొలగమూడి లో నెలల తరబడి ఉండే భాగ్యం -అవకాసం కల్పించడం.

2. MS డిఫెన్స్ కు IISc బెంగళూరుకు వెళ్లి అచట స్వీట్ నియమం తప్పి విపరీతంగా తినడానికి ఎంతో బాధతో వచ్చాక, శ్రీ సార్ వద్ద కన్నీటి పర్యంతం చెప్పుకుంటే శ్రీ సార్ ఎంతో ప్రేమ ఉత్సాహాలతో “తప్పు చేయడం, చేయకుండా ఉండడం - నీవల్ల అవుతుందా ? స్వామి అది తెలపడానికే అలా చేయించారు.” “మనం చేయాలన్నా చేయలేము, చేయకుండా ఉండాలన్నా ఉండలేము ! ఆయన ఆడించినట్లు ఆడడమే!” అని పూర్ణ విశ్వాసంతో శరణాగతిని మొట్టమొదటిసారి హృదయగతం చేయించారు.
3. అప్పటి ఆరోగ్య, మానసిక స్థితికి పూర్తిగా భిన్నంగా చదువుకోవలసి వచ్చిన నాకు, పీహెచ్డీ eligibility టెస్ట్ పాస్ అయ్యేలా, శ్రీ సార్ రోజూ ఒక లెటర్ రాసి, నన్ను రాసేలా ప్రేరేపించి శ్రీ సార్ రిప్లై ఇస్తూ, బిజీగా ఉంటే “ఈరోజు చాలా బిజీగా ఉండడం వల్ల ఏమీ

[redacted]

వ్రాసి వారి ప్రేమను సన్నిహిత సాంగత్యాన్ని పంచి నా మానసిక స్థిరతను నిలిపి పిహెచ్డి అద్భుతంగా కంప్లీట్ చేయించారు.

4. “ధర్మం, ధర్మం, ధర్మం. ధర్మం తప్పితే స్వామి దృష్టిలో ఎందుకు పనికిరాము” అని ఎన్నో సార్లు అవసరమైనప్పుడల్లా బహిరంతరములు యందుండి హెచ్చరిస్తూ ధర్మ మార్గంలో నడిపించారు. కొన్ని ప్రత్యేక సన్నివేశాలలో ధర్మంగా నడుచుకోలేనందుకు తీవ్రంగా హెచ్చరించి, దానికి “స్వామి వారు మన నుంచి కోరేది ఏమిటి?” అనేది చాలా సన్నివేశాలతో వివరించి, ఆడియో చేయించి ఆ స్పీచ్ని రోజూ వినమని అదే నీకు మందు అని కూడా చెప్పారు.


5. అతిగా తినడం - తినకుండడం, అతిగా పనిచేయడం - మూలపడడం వంటి Imbalance నుండి ఎంతో ప్రేమతో ప్రేరణస్తూ, నా సంస్కారాలను, అలవాట్లను ఎంతగానో క్రమబద్ధం చేశారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

1. గొలగమూడి నుండి బెంగళూరు బయలుదేరే ఒకసారి, “వెళ్ళాక నీ ఆరోగ్యం ఎలా ఉందో లెటర్ రాయి?” అని సవరించి, “నీవు 15 రోజుల్లో ఎలాగ వస్తావు కదా!” అనడం. 15 రోజుల్లో కళ్ళు తిరిగి బెంగళూరులో ఆఫీస్ నుండి ఇంటికి వచ్చాక అన్కాన్షియస్ అయి పడిపోవడం. తర్వాత రోజు హైదరాబాద్ కు వెళ్దామనుకొని ఏ ఫోను కలవక నామస్మరణ చేస్తే, గొలగమూడి వెళ్లాలని ప్రేరణ అమ్మకు - నాకు ఇద్దరికీ కలిగి రావడం. ఆత్మ ప్రేరణ, బహిరంతర పరిస్థితులు ఎరిగి నడిపిస్తూ ఉండడం.

2. ఫ్రాన్స్ లో ఉన్నప్పుడు కూడా “పోయేవాళ్ళలా పోనివ్వను” అన్న భరోసా ఇవ్వడమే కాక, తగురీతి అనుభవాలు ఇస్తూ నడిపించారు. ఉదాహరణకు: కొత్త ఇల్లు మారినప్పుడు ఏ మహాత్ములైనా ఇంటిని పావనం చేయాలనుకుంటే, పూజ అయి లాప్టాప్ తెరవగానే శ్రీ సార్ ఫోటో మెయిల్లో రావడం. అది నేను కోరికనే భార్య శిరీష, తమ్ముడు శివ సార్ పర్మిషన్ తో తీసి వారి ఆశీస్సులుగా పంపడం. ఒంటరిగా

[redacted]

సన్మార్గంలో నడిపించడం.

ఇంతటి మానవతా - జ్ఞానము - దైవత్వము - తల్లిదండ్రుల ప్రేమ సమ్మిళితమైన శ్రీ సార్ పై ఆధారపడాలనిపించటం, సర్వమూ తానే అయి నడిపించే శ్రీసార్ సన్నిధి చేరడం సద్గురు అపార కృపా కారుణ్యము మాత్రమే.

🙏🙏🙏

## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)

తారీఖు తెలియదు:

- రాత్రిపూట ఏమి తింటే (quality of food especially) హుషారుగా ఉంటుందో ప్రొద్దున పూట హుషారుగా ఉంటుందో దాన్ని కనిపెట్టాలి.
- డైరీ రాయాలి. specially the food at night (స్పెషల్లీ ది ఫుడ్ ఎట్ నైట్)
- రోజు ఒకే పదార్థం తింటే ఏమీ అవదు. భోజనం చేసేటప్పుడు స్వామి మీద మనసుంటే తిండి రుచి మీదకి పోదు, ఆకలికి అంత తింటామే కానీ రుచులు ఎందుకు?
- మన కాలం, హృదయమే భగవంతుడు ఆశించేది.

[redacted]

- సుబ్బరామయ్య సార్ మార్నింగ్ 6:00am నుండి 9 am వరకు పూజ చేసేవారు. వాళ్ళ మామగారు కొన్ని సంవత్సరాల పాటు రాకపోయినా పట్టించుకోలేదు. ఒక సందర్భంలో "ఆయన రాక వల్ల లాభమేమిటి? ఆయన వాడు బాగున్నాడు, వీడు బాగున్నాడు అని అందరి కర్మల గురించి మాట్లాడుతారు" అన్నారు.

11-2-2004


- మానవ జీవిత లక్ష్యం ఏమిటో ఆలోచించాలి. మాస్టారు చెప్పినట్లు జీవితం గురించి ఆలోచించాలి.
- రాత్రి తిన్న ఆహారం మీద కన్ను వేయాలి.
- కాలము మనసే భగవంతుడు కోరేది.
- డబ్బులు, స్నేహితులు ఎవరు ఏమి చేయలేరు.
- స్వామి దగ్గరికి వస్తున్నాము. ఆయన చెప్పినట్లు ఏమి చేస్తున్నామో ఆలోచించాలి.

**గొలగమూడి లో హోమియో డిస్పెన్సరీ స్టార్ట్ చేస్తూ అనంత కృష్ణ గారు చెప్పినవి:**

- విద్య: పరమ గురువుని ఆశ్రయించి ఆయన చెప్పినట్లు ఆచరించగలిగేటట్లు చేసేది విద్య.








[redacted]

పనులు చేయగలగటం.

7-3-2004

ఆఫీసులో నాకు (ప్రసాద్) ఉన్న ఎక్స్పీరియన్స్ ని బట్టి టీం లీడర్ చేయాలని ఆలోచనలో ఉన్నారు. నేను సందిగ్ధంగా ఉండి సార్ కి చెప్తే సార్ ఇచ్చిన గైడెన్స్:

❖ సబ్జెక్టు మీద మనకు అభిరుచి ఉండాలి.

❖ సబ్జెక్ట్ కమాండ్ లో ఉంచడం వల్ల స్వామి పని బాగా చేయగలుగుతాము. ఎలా అప్లై చేయొచ్చు అనేది తెలుస్తుంది.

❖ సార్ క్లాస్ కి వెళ్లేముందు ప్రతిరోజు చదువుకుని వెళ్లేవారు. ప్రతి ఇంగ్లీషు పదానికి synonyms (సినానిమ్స్), antonyms (ఆంటోనిమ్స్) చదువుకొని వెళ్లేవారు.

❖ నలుగురిని కంట్రోల్ చేయటం, ఇంకొకరికి లోబడి ఉండటం, ఇవన్నీ తలకాయ నొప్పి. జీతం పెరుగుతుందనే కానీ ఇంకొక ప్రయోజనం లేదు.


❖ ఇంకొకళ్లు నమస్కారం చేయాలని అందరిలో లీడర్ గా ఉండాలని చాలామందికి క్రేజ్ ఉంటుంది. దానివల్ల ఏ లాభమూ లేదు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# శ్రీ సార్ లెటర్లు

## 3.1) ఇష్టాయిష్టాలు, స్వావలంబనం, స్వయం కృషి గూర్చి

Om

Dear Sir !

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా మిమ్ము వెన్నంటి కాపాడాలని ప్రార్ధిస్తూ పె.సుబ్బరామయ్య వ్రాయడం.

మా గురువుగారు పూజ్యశ్రీ ఆచార్య భరద్వాజ గారు. వీరిని ప్రపంచమంతా ఎరిగిన వారే. మా ఇంట్లోని ఈతి బాధలు వారికి చెప్పుకుంటే వారనేవారు - పూజలో

**"త్వమేవ మాతాచ పితా త్వమేవ, త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ,**
**త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ, త్వమేవ సర్వం మమదేవ దేవ"**

అని మనం ఎన్నిమార్లు పూజ చేస్తే అన్నిమార్లు చెపుతాము. కానీ శ్లోకం అర్ధం ఆచరించము – ఆ శ్లోకం ఏమి చెబుతుంది, నీవే నా తల్లివి, తండ్రివి, నీవే నా బంధువులు, స్నేహితులు, భార్యాబిడ్డలు, సర్వులూ సర్వమూ నీవే. మరి ఆయన పటాన్ని శ్రద్ధగా పూజిస్తాము, నైవేద్యం పెడతాము. **మన భార్యా బిడ్డలు, బంధు మిత్రులు, మాతా పితరుల రూపాలలో ఆయన మన ఎదురుగా ఉంటే వాళ్ళంతా ఆ పరమాత్మయేనని**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

[redacted] **కలుగుతుంది అని చెప్పేవారు**.

**గృహస్థుగా మనం మన బాధ్యతలు చక్కగా నెరవేర్చాలి** – భర్త అంటే భరించువాడు అని అర్థం

– భార్యా బిడ్డలు, తల్లి దండ్రులను భరించువాడు అని గదా అర్థం. **ఇష్టం , అయిష్టం లేకుండా జీవించడమే భగవంతునకు అమిత ప్రీతి కల్గించే పూజ.** ఈ ఇష్టం, అయిష్టం ఎందుకు కలుగుతున్నాయి? ఆశ వల్ల కలుగుతున్నాయి. ఆశ అంటే కోటీశ్వరుడు కావాలనే కోరిక గదా అని అనుకోమాకండి. ఇది ఇలా ఉంటే బాగుంటుంది అని ఆశించడమే ఆశ. అది అలా జరుగకుంటే నిరాశ.

భగవంతుడు మనలను ఎలా ఉంచితే అలా ఉండడం నేర్చుకుని అలా ఉంటుంటే భగవంతునకు ఎంతో ప్రీతి కల్గుతుంది. భర్తగా మనం మన భాద్యత నిర్వహించాలి. ఇది ఇట్లాగే జరగాలి అనుకోవడం తప్పు. జీవుల ప్రారబ్ధం అనుసరించి అవి ప్రాప్తిస్తాయి. అంతేగాని మనం కేవలం అష్టోత్తరం చదివినంత మాత్రాన మనం కోరినట్టు అంతా భగవంతుడు జరుపుతాడా? **గనుక ఇది ఇట్లా జరిగితే మంచిది, బాగుంటుంది అనే పద్ధతి విరమించి భగవంతుడు మనకు ప్రసాదించిన దానికి శక్తి వంచన లేకుండా**

[redacted]

పోతే అంతా పోతుండ్లాయ్యా" అన్నారు శ్రీ వెంకయ్యస్వామి వారు.

నేను బి.ఎస్.సి. చదివాక ఉద్యోగం రాలేదు. రైలు కట్టమీద గ్యాంగీ పని చేస్తానని పోతే అదీ రాలేదు. అనేక ప్రయత్నాలు చేసాను, అనేక చోట్ల వీలు కాలేదు. కత్తి తీసుకుని కట్టెలు కొట్టుకొచ్చేవాడిని. కనీసం నెలకు Rs.50/- కట్టెలు ఇంట్లోకి కావాలి. ఆ యాభై రూపాయలు మా తల్లిగారికి మిగిలించిన వాడినౌతానని తలచాను. నేను తినే అన్నానికి కొంత న్యాయం చేకూర్చగలనని తలచి తొమ్మిది నెలలు అలా కఠోరంగా కట్టెలు కొట్టాను. ఆ తరువాత భగవంతుడు నేననుకున్న పనులు కాకుండా అన్ ట్రైన్డ్(untrained) టీచర్ పని ఇచ్చారు. నెలకు వంద రూపాయలకు ఆ పని చేశాను. **కష్టమే ఆ పని, ఆ జీతం – వాళ్లిచ్చేది అంతే. భగవంతుడిచ్చిన పనిని ఆయన మెచ్చుకొనేటట్లు చేయాలి అని నా భావన.** చివరకు అదే స్థిరమైంది. ఇతర జిల్లాకు వెళ్లి పని చేశాను. **భగవంతుడు ఎలా తిప్పితే అలా. ఆశ పోవాలి అంటే ఇష్టం, అయిష్టం పోవాలి. అంటే "ఇది ఇలా జరిగితే బాగుండును" అనే కోరిక పోయి భగవంతునకు మన పగ్గాలు అప్పగిస్తే, ఆయన ఎలా తోలితే అలా పోవాలి. కుటుంబం భరించడం ముఖ్యం. అలా చేస్తుంటే, త్వమేవ మాతాచ అన్న శ్లోకం ఆచరించిన వాళ్లము అవుతాము. అంతేగాని డాక్టరు వ్రాసిన మందు తినకుండా ఆ మందు చీటీ వల్లె వేస్తుంటే జబ్బు తగ్గదు కదా? ఇంకా పెరుగుతుంది. ఎన్నో**

[redacted] **ఏర్పడ్డారు. వారి వారి ఋణం వారికి చెల్లించాలి, భార్య-భర్తలు కలసి సంసారమనే బండి లాగాలి**. అంతేగాని ఈ ఇసుక రోడ్డున లాగటం నాకిష్టం లేదంటే బండి నడవదు. రెండెద్దులు లాగవలసిన బండి ఒక్క ఎద్దు ఎలా లాగుతుంది? ఎలా కదులుతుంది? **కష్టమైనా సరే భగవంతుడిచ్చిన కృషి చేయాలి.**

మన కంటే అంగవైకల్యమున్నవారు ఎందరు లేరు? వారి సంగతేమిటి? మనకు భగవంతుడు తెలివితేటలు, అన్ని అవయవాలూ, శక్తి ప్రసాదించాడు. **మన పరిధిలో ఏదైనా కృషి చేస్తే భగవంతుడు ఏంతో సంతోషిస్తాడు, ఆశీర్వదిస్తాడు**.

అంతేగాని మన పారాయణ, అష్టోత్తరాలతో సంతుష్టుడు కానేకాడు. మన విద్యుక్త ధర్మం మాని పారాయణ అష్టోత్తరాలు చేస్తుంటే భగవంతుడు సంత్రుప్తుడయ్యేటట్లు అయితే ఆయన కుడా ఒక రాజకీయ నాయకుడౌతాడు. భగవంతుడు కాడు. **మన కృషి ద్వారా భార్యాబిడ్డలు, తల్లిదండ్రుల రూపంలో ఉన్న భగవంతుని సేవిస్తున్నాము అనే భావన ప్రధానంగా ఉండాలి**.

ఆచార్య భరద్వాజ గారికి లెక్చరర్ ఉద్యోగం పోయింది. రోజుకు ఐదు గంటల పనికి ఆరువేలు వచ్చేవి. అది పోయాక రోజుకు 15 గంటలు

[redacted]

**సంతోషంగా స్వీకరించారు. కనుకనే భగవంతునకు ప్రీతిపాత్రుడయ్యాడు.**

మీరు పారాయణ పూజ చేస్తూ, సహించి ఎంతటి స్వల్పమని తలచబడే పని అయినా చేస్తుండాలి. ఒకరిద్దరుతో మొదలు పెట్టి ప్రైవేటు చెప్పవచ్చు, లేక దూరంగా ఎక్కడైనా స్కూలులో, కాన్వెంటులో కష్టమైనా చేయాలి. అలా కాకుంటే మరొక పని మీకు తోచినది, ఇష్టమైనది అలా చేస్తుంటే దైవం కరుణిస్తాడు.

భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారు మిమ్ములను మీ కుటుంబాన్ని ఆశీర్వదించవలెనని మరొకసారి ప్రార్థిస్తున్నాను.

**బిడ్డలను సత్ పౌరులుగా తీర్చిదిద్దే కృషి మనం చేయాలి**. మన కృషితోనే వారు వివేకానందులౌతారని కాదు, మనకు భగవంతుడు ఇచ్చిన పని సక్రమంగా నిర్వర్తించిన వారమయ్యేందుకే.

శ్రీ స్వామి వారి కృప సదా మీకు కలుగవలెనని ప్రార్థిస్తూ ,

మీ

పె. సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

**12-01-2002 న : శ్రీ స్వామి, సాయి లు భోధించిన గృహస్తు ధర్మం**

గొలగమూడి

12-01-2002

నమస్కారములు.

What do you mean by Negligence of duty? Bloody idiot, fool అని శ్రీ స్వామి వారు చెపితే, సాయి ఏ పని చేయడానికంగీకరిస్తావో క్షుణ్ణంగా చేయి, లేకుంటే అంగీకరించవద్దు అన్నారు. ఒకసారి గృహస్థుగా ఉంటామని అగ్ని సాక్షిగా ప్రమాణం చేసి అంగీకరించాము గదా. ఆ విధంగా భగవంతుడే మన అర్హతను గూర్చి బాగా యోచించి చేయించాడు. **గృహస్థులు గా మనం త్వమేవ మాతాచ, పితాత్వమేవ అనే శ్లోకాన్ని నూటికి నూరు పాళ్ళు (మాస్టారి లాగ) ఆచరిస్తుంటే, సాయి ఒకే తూరి మనకు double promotion ఇస్తారు. నిర్గుణ నిరాకార స్థితి మనకు వస్తే** మనం ఉండడం, ఉండలేకపోవడం ఉండదు. **ఎక్కడ ఏమి చేస్తున్నా మనకు తెలియకుండా మనసు అంతర్ముఖం అయి బయటికి రాదు.** అప్పుడు మనం చేసేదేముంది. అలా ఉండిపోవడమే. అది వారి కృప మీద ఆధారపడుతుంది. అది మరచి మనం ఆశతో ఒకేసారి నిర్గుణ నిరాకార సాధనకు అంకితమవ్వాలంటే బాకీ అలాగే ఉంటుంది. **ఈ లోగా మన పని క్షుణంగా చేసి వారిని మెప్పించడం.**

[redacted]

**లక్ష్మి గారికి : ఇహ పరాలకూ సద్గురు సేవ**

గొలగమూడి

పూజ్యులైన లక్ష్మి గారికి శ్రీ సాయీశుని దయవలన నూతన సంవత్సరములో మీకు సర్వ శుభములు కలుగవలెనని ప్రార్థన.

స్వధర్మ పాలన ఎట్లాగా? మనం ఆఫీసులో ఉన్నా, ఇంట్లో ఉన్నా, వ్యాపారంలో ఉన్నా, చేతి వృత్తులలో ఉన్నా మనకిచ్చిన పని క్షుణ్ణంగా, సక్రమంగా నెరవేర్చడమే కదా! ఆశా వ్యామోహాలను దరికి రానీయకుండా, మన ధర్మం ప్రకారం మనం నెరవేర్చడమే దైవారాధన. పండరీబాయి పిడకలేరలేదా? సక్కుబాయి (ఇంటి పనులు చేయ లేదా)....?


**త్వమేవ మాతాచ, పితాత్వమేవ అన్న శ్లోకంలో చెప్పబడ్డదాన్ని ఆచరించడమే. ఇంట్లో అందరి రూపాలలో ఆయనే ఉన్నారు. వాళ్ళందరి ఎడల మన ధర్మం మనమాచరించాలి. ఇంట్లో ముసలి వారుంటే మీ చావు మీరు చావండి, నేను దేవాలయానికి పోతానంటే ఎలాగండీ - సాయి అంగీకరిస్తారా!** కుక్క, పిల్లి ని నేనే నని చెప్పిన సాయి, ఈ ముసలి వారిలో కూడా ఉండరా? ప్రతి ఒక్కటి దాని స్థానంలో అది గొప్పదే అంటారు. Each is great in its own place. ఎప్పుడు అది, అలా (గొప్పది) అవుతుంది?


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

[redacted]

స్థానంలో గొప్పదే.


**ఒక నట్టు మనం బిగించిన చోట దాని త్రెడ్ పోయి ఊగులాడుతూ తన స్థానంలో ఉంటే సరిపోతుందా, ఆ నట్టు అక్కడ తాను చేయవలసిన పని చేయాలి కదా! అదే స్వధర్మ పాలన.** మిగతా విషయాలు ఎవరికి వారు సాయి నడిగితే చెపుతారు.

**ఏ పని చేస్తున్నా మన మనసులో అన్యచింతలు ప్రవేశించకుండా మానసిక నామస్మరణ చేయడం మీద మనసు నిలపడమే సాధన. కూరగాయలకని పోతున్నాము. దోవంతా నామస్మరణ చేస్తున్నామా? మందిరానికి వస్తూ పోతూ ఉన్నాము, ఏమారకుండా నామస్మరణ జరుగుతుందా? ఇది అన్ని వేళలా చూసుకోవడమే సాధన.** అలా (నామం) జరగకుండా ఆలోచనల వైపు ఎందుకు పోతుంది? రాగము, ద్వేషము, అసూయాది భావాలే కారణాలు. వాటిని వివేక విచారాలతో నిర్మూలించు కోవడమే సాధన. దీనినే మిలారేపాగారు సులువెరిగి సాధన చేయమంటారు.

**ఈ ప్రపంచంలో సాయి తప్ప మిగిలినవేవీ (కీర్తి, ధనం) (ఎవరూ) మనలను కష్టాలలో ఆదుకోలేరు అనేది గట్టిగా హృదయగతం కావాలి. ఎవరినుండైనా మనకు సహాయ మందితే దానికి మూలకారణం "సాయి అనే చైతన్య శక్తి" మాత్రమే. మనం ఆ సహాయమందించిన మనిషిలోని సాయి చైతన్యానికి కృతజ్ఞులమై ఉండడమే. మనం ఆ మనిషినే కారణంగా గుర్తిస్తాము, కానీ సాయిని మరచిపోతాము. అలా మరచిపోకుండా ఉండడమే సాధన.**








[redacted]

01-01-1995 శ్రీ మాష్టారు పత్రికలో వ్రాసింది... అక్షరాల పై పేరాగ్రాఫులో నేను వ్రాసిన దాని భావమే. సాధకుని హృదయంలో మొదట జరుగవలసినది సంస్కరణ అన్నారు. సంస్కరణ అంటే మార్పుగదా! **మనకు తారసపడ్డ వ్యక్తి కాకుండా ఆ వ్యక్తిని నడిపించే సాయి చైతన్యం మీద మనసు కేంద్రీకరించడం. ఇది ఉన్నపళంగా అబ్బదు. నిరంతరం నామస్మరణ చేస్తూ ఎవరి మనసును వారు అనుక్షణం చెక్ చేసుకుంటూ, కాస్త మనసు తన ఆలోచనా ప్రవంతి అనే వేగాన్ని తగ్గించుకుంటే తప్ప అందరిలో ఉన్న చైతన్యం వైపు దృష్టి నిలువదు. అన్నం తినినంత సేపు స్మరణ చేయలేని మనసులకు అంతటా ఉన్న చైతన్యం మీద మనసు నిలపటం ఎలా సాధ్యం అవుతుంది?**

మనం చేయడమంటూ ఏమీ లేదు. మొదట కాస్త మనసు యొక్క తీవ్ర వేగాన్ని నిగ్రహిస్తే, ఆ తర్వాత అంతా సాయియే సమకూరుస్తారు. సంఖ్యా పరమయిన పారాయణలు కాకుండా పరాయణత చెంది చేసే పారాయణ, ప్రతి నిమిషం నామస్మరణ, పారాయణ చేశాక తర్కించుకొని ఈ లీల ఎందుకు చేశారు అని నోట్సు వ్రాసుకోవడం చేస్తుంటే సర్వం సమకూరుతుంది.

పెసల సుబ్బరామయ్య


**---------- సద్గురు దేవా శరణం శరణం ----------**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

జై గురుదేవ దత్త

Work is Worship (10:15 ని||ల నుండి)

ఆడమ్ అండ్ ఈవ్ (Adam & Eve) చరిత్రలో ఏంది? నువ్వు తిను, తిను, తిను ఈ పండు! నిషేధం పండును తిను అంటాడు. అది పైకి చెప్పే కథ. దేవుని ఆజ్ఞలు ఉల్లంఘించు అంట. అది ఇంకనేమీ లే! ఈ చెట్టు పండ్లు తినబాక అన్నాడు. ఆ చెట్టు అంటే దేవుడు, పండ్లు అంటే ఆయన చెప్పిన గైడ్లైన్స్. ఈ గైడ్లైన్స్ ను ఉల్లంఘించు, నువ్వు ఉల్లంఘించు అని చెప్తూ ఉంటాడంట సైతాన్. ఎప్పుడో వీక్ పాయింట్ వచ్చింది పడిపోయింది. పడిపోయింది కాబట్టి మనకు అంతా వచ్చింది. ఈ జబ్బులు! ఈ జబ్బును రెసిస్ట్ చేయాలి.

ప్రసాద్: ఎట్లా సార్ !


సార్: ఎట్లా అంటే ఇదే, పొద్దున లేస్తే నిద్రలేస్తుండగానే మనలో సోమరితనం వస్తుంది కాబోలునే ! ఇక్కడకి వచ్చినామైన పిన్ పాయింటెడ్ గా స్వామి చెప్పినట్లు చేయలేము, స్వామి అంటే భగవంతుడు ఒక్కడే!


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

స్వామి చెప్పబడలా, భగవంతుడే చెప్పేశాడు. భగవంతుడు చెప్పిన వాటిల్లో మనం మితాహారం చేస్తున్నామా? లేదా? మితాహారం చేయకపోతే సోమరితనం గాడు ఎక్కి వచ్చేస్తాడు. సైతాన్ గాడు లోపలికి వస్తాడు. అన్నీ పాడు చేస్తాడు. డే (రోజు) అంతా పోయిండ్ల! 24 గంటలు (24 అవర్స్) పోయింది అనమాట.  ఏది ఒక్క చిన్న తప్పుకి! తినేటప్పుడు చేసిన చిన్న తప్పుకి రోజంతా పోవనూకినాడు వాడు. చేసేది shrewd గా చేయలేవా నువ్వు. అది ఎట్లా అంటే ఎట్లా ఏమిలే, అక్కడనే కంట్రోల్ చేసుకోవాలి దాన్ని. నిన్న ఏం చేసినా నేను! 10, 12 ఇడ్లీలు ఏమో వస్తాయి అయ్యా మూడు ట్రేలు గాని పెడితే, మూడు నాలుగులు  12 ఇడ్లీలు వస్తాయి. నాలుగు ఉండిచ్చి ఉదయం తినేసినా ఎనిమిది ఇడ్లీలు! ఏదంటే 5 గంటలకే తినేసినా! ఐదు గంటల నుండి మరల 10:30-11:00 కల్లా ఆకలి మండిపోతుంది. ఇక 12:30 ఇక్కడ ఆరతి అయిన తర్వాతో లేదా ఆరతి అయ్యేటప్పుడు కానీ తినను. 12:30 కి గానీ తినను జనరల్ గా! అట్లాంటిది తట్టుకోలేక ఆ మిగిలిపోయిన ఎండిపోయిన ఇడ్లీలు నాలుగు తినేసా!

[redacted] పిండి రుబ్బ పెట్టి ఉంది. ఆమె రుబ్బద్ది, నేను తీసుకోవాలి, దాన్ని నేను చేసుకోవాలా! మధ్యాహ్నం ఒకటిన్నరకి తిన్నా! మరల ఇక ఆకలి కావద్దా! ఆకలి కాకుండా తింటే మరలా రోగం వస్తుంది. ఇది ఎందుకని ఆ తినేటప్పుడు కంట్రోల్ లేక నాలుగే తిను నాలుగు ఇడ్లీలు తింటే ఏం పోయింది? ఎక్కించటమేనా ఆమైనా రుచిగా ఉందని! తేనె ఉండె, నిమ్మకాయ ఉండె, ఎర్రగడ్డలు దంచిపెట్టుంటే! లగాయిస్తుంటా ఇలా ఉంటుందన్నమాట తినేటప్పుడు. అందుకని దాని ఎఫెక్ట్ ఏమవుతుంది రోజంతా పని జరగదు, రోజంతా పని జరగదు.

నగేష్: అంటే రుచి కోసం ఏది తిన్నా అంతేనా సార్?

సార్: ఏది తిన్నా అంతే! రుచి కోసం ఏది తిన్నా అంతే! చంపితేనే బుద్ధి వికాసం జరగద్ది! తగు లెవెల్ లో, స్థాయిలో  పులకిస్తది. ఇప్పుడు నూటికి 50 వచ్చినవాడు పాసే! 35 వచ్చినవాడు పాసే! నాలుగు మార్లు గొరిగి, ఐదో తూరి పాసైనవాడు  పాసే! నూటికి 150 మార్కులు తెచ్చుకున్న వాడు పాసే! ఏమయ్యా! నూటికి 150 మార్కులకు తెచ్చుకున్న వాడు పాసే!

[redacted]

మెడకు ఒక స్తెతస్కోపూ! (నవ్వులు) అట్టుంటుంది అన్నమాట. తగు స్థాయిలో ఇది వికసించాలంటే, బుద్ధి వికసించాలంటే వాటిని దానిమీద కొట్టు, కొట్టు,కొట్టు అని చెప్పు తీసుకుని కొట్టినాడు. “ఇంద్రియాణాంహి చరతాం” అన్నది ఊరికినే చెప్పలా కృష్ణుడు పిచ్చోడై! దానికి చెప్పింది, ఇంద్రియములు పట్టించుకోకూడదు, నీకు కావాల్సింది ఆకలి! ఆకలి సబ్ సైడ్ అయిందాకే (తినాలి). నిన్న నువ్వు చెప్పినావే ! మొదట పెడితే తిన్నాడు అంట, వాడు కుక్క మాంసం! గబ్బు కొట్టే కుక్క మాంసం, అది అయిపోయిన తర్వాత, లంజా కొడకా కుక్క మాంసం పెడుతున్నావట్రా నాకు, అంటాడంటా! చచ్చిపోయేటట్టు ఉన్నానయ్యా, నా దగ్గర ఏమీ లేదు, మేము కుక్క మాంసం పెరుక్కు తింటున్నాము గబ్బు కొట్టేదాన్ని, అని అంటే అయినా పర్వాలేదు నాకు పెట్టు అంటాడు. ఈయనకు గడ్డం ఉంది కదా కదా ఋషీశ్వరుడు! అని మూడు ముద్దులు పెట్టారంట. నాలుగో ముద్ద పెడుతుంటే లంజా కొడకా, నాకు కుక్క మాంసం పెడుతున్నావంట్రా అన్నాడంట! ఇక తినేదంతా ఆకలికి కాదు. ఆకలి తీరిపోయింది మూడు


[redacted]
ఎంత ఆకలిగా ఉంటుంది? అంత ఆకలిగా ఉంటే కూడా మూడు ముద్దలు తీరిపోయినప్పుడు దానిని read చేస్తున్నాడు.  లోపల ఎంత మటుకు subside అయిందని. అట్లుంటుంది మనకి! రుచి కోసం ఏమైనా తిన్నామో అంటే! వెంకయ్య స్వామి తిన్నాడు, లడ్డు తిన్నాడు స్వామి, మిరప్పొడికి కలుపుకొని! లడ్డుకి ఏంటి మిరపొడి! ఎక్కడన్నా ఉందా ప్రపంచంలో? ఆయనకి లడ్డు కాకుండా ఉండాలి, అది మిరప్పొడిగా ఉండాలి. అంటే నా కళ్ళతో చూశా! లడ్డులో మిరప్పొడి కలపటం, జిలేబి చుట్టంలో మిరప్పొడి కలపటం, మైసూర్ పాక్ లో మిరప్పొడి కలపటం! నేను ఒక లడ్డు అని రాశా ఇంత పొడుగు రాయకుండా! ఏది ఉంటే అది మిఠాయి. ఏ మిఠాయి అయినా పెట్టు, దాంట్లో మిరప్పొడి కలిపేస్తాడు. లేదా ఇంత పచ్చడి ఉంటే అంత పచ్చడి కలిపేస్తాడు, తినేస్తాడు. అది (ఆ లడ్డు) వేరే ఒక గిన్నెలో కూడా ఇచ్చేది లే! ఎడమ చేతిలో పెట్టుకుంటాడు. దాన్ని ఆ ముద్దలో పచ్చడో, గిచ్చడో  ఏదో వేయమంటాడు ఆమైన తినేస్తాడు. ఒక లడ్డు ముద్ద పెట్టితే చాలు రవ్వంత మరలా గుండంలో  కూడా వేస్తాడు. కొడతాడు క్షుద్బాధకి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

ఏమీ కాలేదు కదా! మనకు అనవసరమైన ఫియర్! **(సశేషం)**

## మహాత్ముల వాక్యాలు

**మాష్టరుగారు ఒక్కరోజన్నారు. మానవులకు త్రికరణ శుద్ధి లోపించింది సుబ్బరామయ్య అని. ఆదెట్లా సార్ ? అన్నాను. మాష్టరు గారు: త్రికరణాలు అంటే మనస్సు, చేతలు, నోరు. ఈ మూడు ఒకే విధంగా ఉండడం త్రికరణ శుద్ధి అంటారు. రోజుకు అయిదు మార్లు కూడా పూజ చేసేవారున్నారు. అందులో "త్వమేవ మాతాచ పితా త్వమేవ, త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ, త్వమేవ సర్వం మమ దేవ దేవ" అనేది ఒక శ్లోకం. తల్లి, తండ్రి బంధువులు స్నేహితులు, ఆందరూ నీవే అని ఎన్ని మార్లు అయినా శ్లోకం చదువుతాము కానీ ఆలా నడుచుకుంటామా? నోటితో చెప్పేది ఒకటి, చేతలతో చేసేది మరొకటి. ఎన్నాళ్ళుగా పూజలు చేసినా వీరికి సాయికృప కలుగుతుందా?.**

**అందరినీ సాయి రూపాలుగా ఆదరిస్తుండండి. సాయి తప్పక కృప చూపుతారు. అని.**

**------- సద్గురు దేవా శరణం శరణం --------**

🙏